Regd. No. H/NL 18

విడి ప్రతి 50 పైసలు

శుక్రవారం 5-11-76

కాపర్ సల్ఫేటు (మైలుతుత్తము)
అమ్మకము, మరియు వాడుక
దారులకు సదవకాశము

తయారుచేయువారు
జయలక్ష్మి కెమికల్స్
ఫోన్స్
ఫ్యా. 1046, రెసిడెన్సు 897, షాపు 714
వేణలాక్ గార్డెన్స్
నెల్లూరు - 524002.

# జమీన్ రైతు

స్థాపకులు : నెల్లూరు వెంకట్రామానాయుడుగారు

సంపుటి 48 సంపాదకుడు : నెల్లూరు శ్రీరామమూర్తి సంచిక 45

ఎలక్ట్రీషియన్
కావాలి

డిప్లొమా కలిగి, ట్రాన్సుఫార్మరు, ఎలక్ట్రికల్ మోటార్ల నిర్వహణలో కనీసం ఐదేళ్ళ అనుభవంగలిగి, 40 ఏళ్ళకు పైబడిన వయస్కులైన ఎలక్ట్రీషియన్ కావలెను.

BOX NO. 245
C/o. Zamin Ryot
Nellore

## సూళ్లూరుపేటమీద ప్రత్యేకశ్రద్ధచూపుతున్నాడు ముఖ్యమంత్రి!

వరదలలో గట్లు తెగి మునిగి, నిరాశ్రయంగా నిరాధారంగా తేలిన సూళ్ళూరుపేటను ముఖ్యమంత్రి శ్రీ జలగం వెంగళరావు 2 తేది పరామర్శించి వెళ్ళారు. పరామర్శించడమంటే ఊర్కే ఉత్తుత్త మాటలతో ఊరడించి వెళ్ళడంకాదు; తప్పక ప్రమాణాలతో ఊరించి వెళ్ళడమూ కాదు. వరదకు తీవ్రంగా గురైన పల్లెలను, కట్టలు తెగి ప్రవహించిన చెరువులను, ఇసుకదిబ్బలుగా తయారైన మాగాణి భూములను కళ్ళారాచూచి, కష్టనష్టాలు స్వయంగా విచారించి, ఎన్ని ఆటంకాలు ఎదురైనా, తానుచేసే సహాయమేదో ఖచ్చితంగా తెలియజేసి మరీ వెళ్లారు.

ముఖ్యమంత్రి మద్రాసునుండి ఉదయం 8-45 గంటలకు సూళ్ళూరుపేట చేరుకొన్నారు. స్పీకర్ శ్రీ రేబాల దశరథరామరెడ్డి, మనమంత్రి శ్రీ ఆనం వెంకటరెడ్డి, ఎమ్మెల్యేలు శ్రీ ఆనం సంజీవరెడ్డి, శ్రీ గునుపాటి రామచంద్రారెడ్డి, ఎం. పి. శ్రీ ఎల్. జనార్దనరెడ్డి, శ్రీ మేనకూరు గోపాలకృష్ణారెడ్డి, తక్కుంగల జిల్లా ముఖ్యులు, కలెక్టరు శ్రీ సి. అర్జునరావు, ఎస్. పి. శ్రీ ద్వివేది తదితర జిల్లా అధ



కారులు మద్రాసుకు ముఖ్యమంత్రికి ఎదు

—6 వ పేజీలో

## ఉన్నమాటకు ఉలుకెందుకు!

గతవారపు గృహచ్ఛిద్రపువార్త జిల్లా రాజకీయవర్గాల్లో తీవ్రమైన సంచలనాన్ని కల్గించింది. ఇటువంటి వార్తలకు యిటీవల కరవు కావడమో, లేక మరే కారణమో కాని, అనుకోని సంచలనాన్నే కల్గించింది. ఈవార్త కొందరికి మామూలు కుతూహలాన్ని కల్గించింది; కొందరికి అంతరంగికంగా సంతోషాన్ని కల్గించింది; మరి కొందరి విచారానికి కారణమైంది; ఇంకొందరు మాత్రం ఆందోళన కలవరపడి చెందిపోయారు. అసలు కథానాయకులిద్దరు ఎటువంటి వికారానికి గురైనారో తెలియదు.

అసలు ఇది కొత్తవార్తకాదు, కొత్త పరిణామమూ కాదు. అందరికీ తెలిసిన సంగతి, అందరూ అనుకొంటున్న సంగతి వార్తగా పత్రిక కెక్కడంలో విశేషమేముందో, విడ్డూరమేముందో, ఉలిక్కిపడవలసిన అవసరమేముందో మరి! పత్రికా వార్తగా విశేషం కావడానికి ఇది కటుంబ విషయమేమీకాదు, రాజకీయ వ్యవహారమే! వారిద్దరి మధ్య విభేదాలొచ్చాయని, అవి

### జిల్లా రాజకీయాలు

అంతరంగిక దశను దాటి బహిరంగ వ్యవహారంగా పరిణమించాయని కేవలం వార్తే అందించాం కాని, వారిరిని విమర్శించి యింకొకరిని ప్రశంసించలేదు; వారిది తప్పు అనలేదు, యింకొకరిది ఒప్పు అనలేదు; ఈ వైమనస్యాలకు ఫలానివారు బాధ్యులని వెలిబుచ్చలేదు; ఎవరిది పైచెయ్యి,

—6 వ పేజీలో

## ఉదారమయిన బహుమతులు పొందండి!

మా ఎంపోరియమునందు

**76 నవంబరు మాసమున**

ఏ తేదినాడైన వస్త్రములు కొనువారికి ఉచితముగా ఆ తేదిన వారు కొనిన మొత్తములో సగభాగము విలువకు

వస్త్రరూపముగ బహుమతి యివ్వబడును.

మావద్ద కొనుగోలుచేయు ప్రతివ్యక్తికి ఆ తేదిగల బిల్లునిచ్చెదము.

మాసాంతమున ముప్పదితేదులను లాటరీ వేయబడును. ఒక అదృష్ట నెంబరును వెరితీసి ఆ తేదిన కొనుగోలు చేసినవారందరికి బిల్లుప్రకారం సగము విలువకు వస్త్రములు ఉచితముగా యివ్వబడును.

ఈ సదవకాశమును ఎల్లరు వినియోగించుకోవచ్చును.

## సిల్వరు శారీ ఎంపోరియం

చిన్నబజారు — నెల్లూరు

టెలిఫోన్ : 133.

